ePoojaStore.com
One Stop Shop for All Pooja Needs



# దసరా శుభాకాంక్షలు

# నవరాత్రి పూజా విధానం

దేవీ నవరాత్రులు ప్రారంభమవుతున్నాయి. రాక్షసుడైన మహిషాసురుడిని కాళికాదేవీ సంహరించినందుకు గుర్తుగా మనం ఈ నవరాత్రి వేడుకలు జరుపుకుంటాం. మరి అమ్మవారి పూజకు అన్నీ సిద్ధం చేసుకోవాలిగా. దుర్గాదేవీ పూజను ఏ విధంగా చేయాలో తెలుసుకుందాం.

## ప్రాణ ప్రతిష్ట చేయు విధానం :

అమ్మవారి విగ్రహాన్ని పువ్వులతో అలంకరించి, పళ్ళు, ఫలాలను సిద్ధం చేసుకోవాలి. తర్వాత ప్రాణప్రతిష్ట చేసేందుకు పువ్వులు, అక్షింతలను చేతిలో తీసుకుని అమ్మవారి పాదాలను పట్టుకుని క్రింది మంత్రాన్ని పఠించాలి.

మం ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునఃప్రాణ మిహ నో ధేహి భోగమ్
జ్యోక్పశ్యేషు సూర్యముచ్చరంత మనుమతే మృడయా న స్స్వస్తి
అమృతంపై ప్రాణా అమృతమాపః

**ప్రాణానేన యథాస్థాన ముపహ్వాయతే**
**ఓం అం హ్రీం క్రీం హంస స్సోహం**
స్వామిని శ్రీ జగన్నాథే యావత్పూజావసానకం
తాపత్వం ప్రీతిభావేన యంత్రేస్మిన్ సన్నిధింకురు
రక్తాంభోదిస్థపోతోల్లస దరుణసరోజాధిరూఢా కరాబ్జైః
పాశం కోదండ మిక్షూద్భవ మణిగుణ మప్యంకుశం పంచబాణాన్
భిభ్రామా స్పక్కపాలం త్రిణయనవిలసత్ పీనవక్షోరుహాఢ్యా



దేవీబాలార్కవర్ణా భవతు సుఖకరీ ప్రాణశక్తిః పరానః
సాంగాం సాయుధాం సవాహనాం సశక్తిం పతిపుత్ర పరివార సమేతాం శ్రీమహాకాళీ
శ్రీ మహాలక్ష్మి శ్రీ మహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవీ అవాహితాభవ
స్థాపితాభవ సుప్రసన్నాభవ వరదాభవ స్థిరాసనం కురు ప్రసీద ప్రసీద

## ధ్యానం :



లక్ష్మీ ప్రదాన సమయే నవవిద్రుమాభాం
విద్యాప్రదాన సమయే శరదిందుశుభ్రాం
విద్వేషి వర్గవిజయేతు తమాలనీలాం
దేవీం త్రిలోకజననీం శరణం ప్రపద్యే
ఖడ్గం చక్రగదేషు చాపపరిఘాన్ శూలం భుశుండిం శిరః
శంఖం సందధతీంకరైః త్రిణయనాం సర్వాంగభూషాభృతాం
యాదేవీ మధుకైటభ ప్రశమనీ యామాహిషోన్మూలినీ
యాధూమ్రేక్షణ చండముండ దమనీ యారక్తబీజాశినీ
యాశుంభాది నిశుంభ దైత్యశమనీ యా సిద్ధలక్ష్మీఃవరా
తాంత్వాం చంద్ర కళావతంస మకుటాం చారుస్మితాం భావయే
శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మి శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః


అక్షింతలు, పుష్పాలను దేవి పాదాల వద్ద ఉంచవలెను.

## ఆవాహనం :

ఈ క్రింది మంత్రాన్ని జపిస్తూ కొద్దిగా దేవిపై  పుష్పాలను లేదా  అక్షింతలు చల్లవలెను.

హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణరజతస్రజామ్
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ

**ఆసనం :**ఈ క్రింది మంత్రాన్ని జపిస్తూ కొద్దిగా దేవిపై  పుష్పాలను లేదా  అక్షింతలు  చల్లవలెను.



తాంమ ఆవాహ జాతవేదోలక్ష్మీ మనపగామినీం
యస్యాం హిరణ్యం విందేయం గామశ్వరి పురుషానహం

**దేవి పాదముల వద్ద పుష్పముతో నీటిని చల్లవలెను.**

అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాదప్రభోదినీమ్
శ్రియం దేవీముపహ్వయే శ్రీర్మా దేవీర్జుషతామ్



## అర్ఘ్యం :

దేవి పాదముల వద్ద పుష్పముతో నీటిని చల్లవలెను.

కాం సోస్మితాం హిరణ్యప్రాకారామార్ద్రాం జ్వలన్తీం తృప్తాం
తర్పయన్తీమ్
పద్మేస్థితాం పద్మవర్ణాం తామిహోపహ్వయే శ్రియమ్

## ఆచమనీయం :

ఈ క్రింది మంత్రాన్ని చెబుతూ గ్లాసులోని నీటిని పుష్పముతో కొద్దిగా దేవిపై చల్లవలెను

చన్ద్రాం ప్రభాసాం యశసా జ్వలన్తీం శ్రియం లోకే దేవజుష్టాముదారామ్
తాం పద్మినీమీం శరణమహం ప్రపద్యే అలక్ష్మీర్మే నశ్యతాం త్వాం వృణే

## పంచామృతాభిషేకం :

ఆదిత్యవర్ణే తపసోధిజాతో వనస్పతిస్తవ వృక్షోథ బిల్వః
తస్య ఫలాని తపసా నుదన్తు మాయాంతరాయాశ్చ బాహ్యా అలక్ష్మీః

## క్షీరం (పాలు):

ఆప్యాయస్వ సమేతుతే విశ్వతస్సోమ వృషియం



భవావాజస్య సంగధే

## దధి (పెరుగు):

దధిక్రావుణ్ణో అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః
సురభినో ముఖాకరత్ప్రణ ఆయూగంషి తారిషిత్

## ఆజ్యం (నెయ్యి):

శుక్రమసి జ్యోతిరసి తేజోసి దెవోవస్సవితోత్పువా
త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్య రశ్మిభిః

## మధు (తేనె):

మధువాతా ఋతాయతే మధుక్షరన్తి సింధవః
మాధ్వీర్నస్సన్త్వో షధీః

## చక్కెర (పంచదార):

స్వాదుః పవస్య దివ్యాయజన్మనే స్వాదురింద్రాయ సుహవీతునామ్నే
స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే బృహస్పతయే మధుమాగ్

## ఫలోదకం (కొబ్బరి నీరు):

యాఃఫలినీర్యా ఫలా పుష్పా యాశ్చ పుష్పిణీః
బృహస్పచి ప్రసూతాస్తానో ముంచన్త్వగ్ హనః

## శుద్ధోదకం (మంచినీరు) స్నానం:

ఆదిత్యవర్ణే తపసోధిజాతో వనస్పతిస్తవ వృక్షోథ బిల్వః
తస్య ఫలాని తపసా నుదన్తు మాయాంతరాయాశ్చ బాహ్యా అలక్ష్మీః



చివరగా అమ్మవారిని మంచినీటితో స్నానం చేయించి పట్టు వస్త్రాలు సమర్పించుకోవాలి. తర్వాత పత్తితో చేసిన ఉపవీతం సమర్పించుకోవాలి. తర్వాత ఈ క్రింది మంత్రం చదువుతూ గంధం వేయవలెను



ఉపైతు మాం దేవసఖః కీర్తిశ్చ మణినా సహ
ప్రాదుర్భూతోస్మి రాష్ట్రేస్మిన్ కీర్తిమృద్ధిం దదాతు మే

క్షుత్పిపాసామలాం జ్యేష్ఠామలక్ష్మీం నాశయామ్యహమ్
అభూతిమసమృద్ధిం చ సర్వాం నిర్ణుదమే గృహాత్

గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్
ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్
శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మి శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః గంధాం ధారయామి

## సుగంధ ద్రవ్యాణి :

ఓం అహిరివ భోగైః పర్యేతి బాహుం
జాయా హేతిం పరిబాధమానాః
హస్తేఘ్నో విశ్వావయునాని విద్వాన్
పుమాన్పుమాంసంపరిపాతువిశ్వతః

శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మి శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః హరిద్రా కుంకుమ కజ్జల కస్తూరి గోరోజనాది సుగంధద్రవ్యాణి సమర్పయామి.

## ఆభరణాణి (నగలు):

తర్వాత అమ్మవారికి ఈ క్రింది మంత్రాన్ని చెబుతూ నగలు సమర్పించుకోవాలి.

మనసః కామమాకూతిం వాచః సత్యమశీమహి
పశూనాం రూపమన్నస్య మయి శ్రీః శ్రయతాం యశః
శ్రీమహా కాళీ శ్రీమహా లక్ష్మి శ్రీమహా సరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః



సర్వభరణాణి సమర్పయామి

## పుష్పాణి (పూలమాలలు):

ఈ క్రింది మంత్రాన్ని చదువుతూ సుగంధ పూలమాలలను అలంకరించాలి.

కర్దమేన ప్రజాభూతా మయి సంభవ కర్దమ
శ్రియం వాసయ మే కులే మాతరం పద్మమాలినీమ్

శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మి శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః నానావిధ పరిమళ పత్ర పుష్పాణి సమర్పయామి.

## అధాంగ పూజ

| | |
|---|---|
| ఓం దుర్గాయై నమః | పాదౌ పూజయామి |
| ఓం గిరిజాయై నమః | గుల్ఫౌ పూజయామి |
| ఓం అపర్ణాయై నమః | జానునీ పూజయామి |
| ఓం హరిప్రియాయై నమః | ఊరూ పూజయామి |
| ఓం పార్వత్యై నమః | కటిం పూజయామి |
| ఓం ఆర్యాయై నమః | నాభిం పూజయామి |
| ఓం జగన్మాత్రే నమః | ఉదరం పూజయామి |
| ఓం మంగళాయై నమః | కుక్షిం పూజయామి |
| ఓం శివాయై నమః | హృదయం పూజయామి |
| ఓం మహేశ్వర్యై నమః | కంఠం పూజయామి |
| ఓం విశ్వవంద్యాయై నమః | స్కంధౌ పూజయామి |
| ఓం కాళ్యై నమః | బాహూ పూజయామి |
| ఓం ఆద్యాయై నమః | హస్తౌ పూజయామి |
| ఓం వరదాయై నమః | ముఖం పూజయామి |



| | |
|---|---|
| ఓం సువర్ణ్యై నమః | నాసికం పూజయామి |
| ఓం కమలాక్ష్యై నమః | నేత్రే పూజయామి |
| ఓం అంబికాయై నమః | శిరః పూజయామి |
| ఓం దేవ్యై నమః | సర్వాణ్యం పూజయామి |

## ధూపం (అగరవత్తులు) :



ఆపః సృజంతు స్నిగ్ధాని చిక్లీతవసమే గృహే
ని చ దేవీం మాతరం శ్రియం వాసయ మే కులే

(తర్వాత అమ్మవారికి అగరవత్తుల దూపాన్ని చూపించాలి.)

శ్రీమహా కాళీ శ్రీమహా లక్ష్మి శ్రీమహా సరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా
పరాదేవ్యై నమః ధూపమాఘ్రాపయామి.

## దీపం :

అమ్మవారికి దీపం వెలిగించి క్రింది మంత్రాన్ని చదవాలి.

ఆర్ద్రాం యఃకరిణీం యష్టిం  సువర్ణాం హేమమాలినీమ్
సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆవహ

శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మి శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః దీపానంతరం
శుద్ధాచమనీయం సమర్పయామి

అని చెబుతూ నీటిని పళ్లెములో విడువలెను

## నైవేద్యం :

ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం పింగళాం పద్మమాలినీమ్



చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆవహ

తర్వాత నైవేద్యం సమర్పించాలి

## తాంబూలం :

తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీమనపగామినీమ్
యస్యాం హిరణ్యం ప్రభూతం గావోదాస్యోశ్వాన్ విందేయం పురుషానహమ్

శ్రీమహా కాళీ శ్రీమహా లక్ష్మి శ్రీమహా సరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః తాంబూలం సమర్పయామి.

## కర్పూరనీరాజనం :

ఈ క్రింది మంత్రాన్ని జపిస్తూ హారతి ఇవ్వవలెను.

యః శుచిః ప్రయతో భూత్వా జుహుయాదాజ్యమన్వహమ్
శ్రియః పంచదశర్చం చ శ్రీకామః సతతం జపేత్

సంతత శ్రీరస్తు, సమస్త మంగళాని భవంతు, నిత్యశ్రీరస్తు, నిత్యమంగళాని భవంతు
శ్రీమహా కాళీ శ్రీమహా లక్ష్మి శ్రీమహా సరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః
కర్పూర నీరాజనం సమర్పయామి.

## మంత్రపుష్పమ్ :


చేతిలో అక్షింతలు, పువ్వులను ఉంచుకుని మంత్రపుష్పమ్ చెప్పవలెను. ఇక్కడ పెద్ద మంత్రపుష్పమ్ లేదా చిన్న మంత్రపుష్పమ్ చెప్పాలి లేదా శ్రీ సూక్త ఫలమును పఠించవలెను.

## శ్రీ సూక్త ఫలము:

ఆనందః కర్దమశ్చైవ చిక్లీత ఇతి విశ్రుతాః



ఋషయస్తే త్రయః ప్రోక్తాస్స్వయాం శ్రీరేవ దేవతా




పద్మాననే పద్మ ఊరూ పద్మాక్షీ పద్మసంభవే
త్వం మాం భజస్వ పద్మాక్షీ యేన సౌఖ్యం లభామ్యహమ్

అశ్వదాయీ గోదాయీ ధనదాయీ మహాధనే
ధనం మే జుషతాం దేవి సర్వకామాంశ్చ దేహి మే

పుత్రపౌత్రం ధనం ధాన్యం హస్త్యశ్వాదిగవేరథమ్
ప్రజానాం భవసి మాతా ఆయుష్మంతం కరోతు మామ్

ధనమగ్నిర్ధనం వాయుర్ధనం సూర్యో ధనం వసుః
ధనమింద్రో బృహస్పతిర్వరుణం ధనమశ్ను తే

చంద్రాభాం లక్ష్మీమీశానాం సూర్యాభాం శ్రియమీశ్వరీం
చంద్రసూర్యాగ్ని వర్ణాభాం శ్రీమహాలక్ష్మీముపాస్మహే

వైనతేయ సోమం పిబ సోమం పిబతు వృత్రహా
సోమం ధనస్య సోమినో మహ్యం దదాతు సోమినః

న క్రోధో న చ మాత్సర్యం న లోభో నాశుభా మతిః
భవంతి కృతపుణ్యానాం భక్తానాం శ్రీసూక్తం జపేత్సదా

వర్షంతు తే విభావరి దివో అభ్రస్య విద్యుతః
రోహంతు సర్వబీజాన్యవ బ్రహ్మ ద్విషో జహి

పద్మప్రియే పద్మిని పద్మహస్తే పద్మాలయే పద్మదలాయతాక్షి
విశ్వప్రియే విష్ణు మనోనుకూలే త్వత్పాదపద్మం మయి సన్నిధత్స్వ

యా సా పద్మాసనస్థా విపులకటితటీ పద్మపత్రాయతాక్షీ




గంభీరావర్తనాభిః స్తనభర నమితా శుభ్ర వస్త్రోత్తరీయా
లక్ష్మీర్దివ్యైర్గజేంద్రైమణిగణ ఖచితైస్స్నాపితా హేమకుంభైః
నిత్యం సా పద్మహస్తా మమ వసతు గృహే సర్వమాంగల్యయుక్తా

లక్ష్మీం క్షీర సముద్ర రాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం
దాసీభూత సమస్త దేవ వనితాం లోకైక దీపాంకురాం
శ్రీమన్మంద కటాక్షలబ్ధ విభవ బ్రహ్మేంద్రగంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియామ్

సిద్ధలక్ష్మీర్మోక్షలక్ష్మీర్జయలక్ష్మీస్సరస్వతీ
శ్రీలక్ష్మీర్వరలక్ష్మీశ్చ ప్రసన్నా మమ సర్వదా

వరాంకుశౌ పాశమభీతిముద్రాం కరైర్వహంతీం కమలాసనస్థాం
బాలార్క కోటి ప్రతిభాం త్రినేత్రాం భజేహమాద్యాం జగదీశ్వరీం త్వామ్

సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధికే
శరణ్యే త్ర్యంబికే దేవి నారాయణి నమోస్తుతే

సరసిజ నిలయే సరోజహస్తే ధవళతరాంశుక గంధమాల్యశోభే
భగవతి హరివల్లభే మనోజ్ఞే త్రిభువనభూతికరి ప్రసీదమహ్యమ్

ఓం విష్ణుపత్నీం క్షమాం దేవీం మాధవీం మాధవప్రియాం
విష్ణోః ప్రియసఖీం దేవీం నమామ్యచ్యుతవల్లభామ్

ఓం మహాలక్ష్మీ చ విద్మహే విష్ణుపత్నీ చ ధీమహి
తన్నో లక్ష్మీః ప్రచోదయాత్

శ్రీవర్చస్యమాయుష్యమారోగ్యమావిధాత్ పవమానం మహీయతే
ధనం ధాన్యం పశుం బహుపుత్రలాభం శతసంవత్సరం దీర్ఘమాయుః

ఋణరోగాది దారిద్ర్య పాపంక్షుదపమృత్యవః



భయశోకమనస్తాపా నశ్యంతు మమ సర్వదా

శ్రియే జాత శ్రియ ఆనిర్యాయ శ్రియం వయో జరితృభ్యో దధాతు
శ్రియం వసానా అమృతత్వమాయన్ భజంతి సద్యః సవితా విదధ్యాన్

శ్రియ ఏవైనం తచ్ఛ్రియామాదధాతి
సంతతమృచావషట్ కృత్యం సంధత్తం సంధీయతే ప్రజయా పశుభిః
య ఏవం వేద

ఓం మహాలక్ష్మీ చ విద్మహే విష్ణుపత్నీ చ ధీమహి
తన్నో లక్ష్మీః ప్రచోదయాత్

తర్వాత ఆత్మప్రదక్షిణ నమస్కారం చేయవలెను. అనంతరం తీర్థం పుచ్చుకుంటూ ఈ మంత్రాన్ని జపించవలెను.

మం అకాలమృత్యుహరణం, సర్వవ్యాధి నివారణం, సమస్తపాపక్షయకరం
శ్రీమహా కాళీ శ్రీమహా లక్ష్మీ శ్రీమహా సరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గాపరాదేవీ పాదోదకం పావనం శుభమ్

## ఉద్వాసన :

ఈ క్రింది మంత్రాన్ని జపిస్తూ ఉద్వాసన పలకాలి

మం యజ్ఞేన యజ్ఞమయజంత దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్
తేహనాకం మహిమానస్సచంతే యత్రపూర్వే సాధ్యాస్సంతి దేవాః

శ్రీమహా కాళీ శ్రీమహా లక్ష్మీ శ్రీమహా సరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః యథాస్థాన ముద్వాసయామి.



గమనిక : ఏ రోజుల్లో అవతారానికి సంబంధించిన అష్టోత్తర శతనామావళి https://epoojastore.com/ లో చూడండి.



## శరన్నవరాత్రులు శుభాకాంక్షలు

## శుభం

